విషయము నెం. 145 :

రి.క.నెం.4140/86-ప్లాన్3.

విషయము :- ప్రణాళికా విభాగం - నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం - టి.యస్.నెం.1013/2ఎ1 మరియు 1013/2బి2, బ్లాకు నెం.4 వాల్తేరు వార్డు నందు మెసర్సు హిందూస్థాన్ పెట్రోలియం సంస్థ, విశాఖపట్నంవారిచే, వారి ప్రాంతీయ కార్యాలయం నిర్మించుటకు ఆమోదం ధృవపరుచుట - గురించి.

---

కమీషనర్, నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారి లేఖ రి.క.నెం.1315/86-జి4, తే/21-8-86దీ ద్వారా మెసర్సు హిందూస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ విశాఖపట్నం వారు టి.యస్.నెం.1013/2ఎ1 మరియు 1013/2బి2, బ్లాకు, నెం.4, వాల్తేరు వార్డులో యిప్పుడున్న వాల్తేరు పార్కు కాంపౌండ్‌లో నిర్మించ తలపెట్టిన ప్రాంతీయ కార్యాలయ భవనము యొక్క ప్లానులను నగరాభివృద్ధి సంస్థ ఆమోదం నకు పంపిరి.

పై ప్లానులను క్షుణ్ణముగా పరిశీలించి కనుగొనుదేమనగా మాష్టరు ప్లాను ప్రకారం, యీ స్థలము నివాస యోగ్యంనకు నిర్దేశించబడినది. మరియు యీ స్థలము యొక్క ముందు భాగము అంతయూ 6 అడుగులలోతు మేరకు రహదారి వెడల్పుచేయుటకు ఎఫెక్టు అగుచున్నది.

ప్రాంతీయ మేనేజరు, హిందూస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్, విశాఖపట్నం వారు వారి లేఖ తే/30-09-1986దీన తమ సంస్థ, భారత ప్రభుత్వ యాజమాన్యమునకు చెందినది అనియు, ప్రస్తుతమున్న ప్రాంతీయ కార్యాలయము పట్టణమునకు దూరముగానున్న కారణమున, వినియోగదారులకు, కొనుగోలు దారులకు కష్టతరముగా నున్నందున సదరు ప్రాంతీయ కార్యాలయమునకు వాల్తేరు పార్కులో నిర్మించుట వలన వినియోగదారులకు మరియు కొనుగోలు దారులకు అనుకూలముగా నుండునని తెలియజేసిరి. అందువలన వారు వారి రెసిడెన్షియల్ కోలనీ నుండి కార్యాలయము యొక్క స్థలమును 8 అడుగులు గోడ కట్టి వేరు చేయుదురని తెలియచేయుచూ వారి ప్లానులను ఆమోదం చేయవలసినదిగా కోరిరి. పై సంస్థ వారి లేఖ తే/14-11-86దీన తమ ప్రాంతీయ కార్యాలయ నిర్మాణ ప్రతిపాదనలను ఆ స్థలం నుండి మార్చుటకు వీలు పడదని కూడా తెలియచేసిరి.

/యింకావుంది/

డా॥ పుం అభివృద్ధి కంట్రోలు నిబంధనల ప్రకారం, ప్రభుత్వం మరియు ప్రభుత్వ అనుబంధ సంస్థలకు, ప్రజల అవసరాల నిమిత్తం । పౌకారునకు మించని నివాస యోగ్యమైన స్థలములలో నగరాభివృద్ధి సంస్థ వారు ప్లానులను ఆమోదం చేయవచ్చును.

ప్రతిపాదన ప్రాంతీయ కార్యాలయ నిర్మాణము అయినందునను ప్రజోపయోగమైనందునను, యీ సంస్థ స్వంత ప్రభుత్వ యాజమాన్యం అయినందునను, ఉపాధ్యక్షులు నగరాభివృద్ధి సంస్థ హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ సంస్థవారి ప్లానులను 6 అడుగుల లోతు మేరకు యీ స్థలం యొక్క ముందు భాగమంతయూ ఉచితముగా యిచ్చే షరతుపై వారి ప్లానులు నగరాభివృద్ధి సంస్థ ఆమోదమును తీసుకొనక ముందే ఆర్డరు ఆమోదము చేసిరి.

కావున నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షుల వారు నగరాభివృద్ధి సంస్థ ఆమోదమును తీసుకొనకుండా ప్లానులను ఆమోదం చేసిన చర్యను ఖరారు చేయవలసినదిగా కోరడమైనది.